

# వాసాంసి జీర్ణాని



-రామకృష్ణ భరద్వాజ

సిస్టర్ రిస్టువాచి చూసుకుంది...

మూడున్నరైంది...

ఛీఫ్ వచ్చి వార్డులో రోగులందర్నీ చూసి వెళ్ళి రెండు గంటలు పైగా అయింది... సాయంత్రం ఆరు గంటల దాకా ఆవిడ మళ్ళీ వచ్చే అవకాశం లేదు.

అసిస్టెంటుని ఉంచి తనీపాటికి భోజనానికి వెళ్ళి వచ్చేసుంటే బాగుండేది... ఇంక ఈ పూటకి భోజనం లేదు...

"సుమతీ!"...ఆత్రంగా వార్డులోంచి వచ్చాడు సుధాకర్...

ఏం కావాలన్నట్టు చూసింది సిస్టర్.

"ఆవిణ్ణి త్వరగా లేబర్‌రూమ్‌కి తీసుకు వెళ్ళాలి. ఆమె ఇంక ఓర్చుకోలేక పోతూంది..."

"నేను వచ్చి చూస్తాను, పదండి..."

సుమతి వెళ్ళి పేషెంట్‌ని చూసి వచ్చి మళ్ళీ యథాస్థానంలో కూర్చుంది.

సుధాకర్ పడుతూన్న ఖంగారుకి, ఆందో ళనకి ఆమె లోలోపలే నవ్వుకుంది . . .

ఏమాత్రం గాంభీర్యం లేదు మనిషిలో. . . ఇతని సంగతి తనకి మొదట్నించీ తెలుసు. . . తన అక్కా, ఇతనూ కలిసి చదువుకోవడం, తమ ఇళ్లు దగ్గిర కావడం వల్ల ఒకళ్లింటికి ఒకళ్లు వస్తూ పోతూండేవాళ్లు ...

అప్పుడప్పుడు తనూ వెళ్లేది వాళ్లింటికి. . .

వాళ్ల అమ్మా, నాన్నా అతన్నేమన్నా పట్టుకొచ్చి అక్కతో చెప్పేవాడు . . . .

సంతోషం వచ్చినా, విచారం వచ్చినా కష్టమే ఇతనితో. . .

"ఆవిడ చాలా బాధ పడుతూంది, స్టాఫ్! !. . ." అసిస్టెంటు వచ్చింది ...

పేషెంట్ సంగతి గుర్తుకి వచ్చింది సుమతికి. . .

"ఫర్వాలేదులే. . . ఇప్పుడే చూసి వచ్చాను. డైలటేషన్ స్టార్టైతేనేగాని ఆమెని లేబరుకి తీసుకు వెళ్లక్కర్లేదు. అవసరం వస్తే నన్ను పిలవండి. . ." అన్నారు ఛీఫ్ ... "ఇంకా గంట్ల దాకా తొందరలేదు. . . నువ్వక్కడే ఉండు. . ."

అసిస్టెంటు వార్డులోకి వెళ్లింది. . .

'పురిటినొప్పులు బాధగా ఉండవూ మరి. . .' అసిస్టెంటుని చూస్తూ అనుకుంది సుమతి.

పాపం!. . . ప్రొద్దుట్నించీ బాధ పడుతూంది ఇల్లాలు. . .ఎంతకీ ఫాల్స్‌పెయిన్సే కాని డైలటేషనే లేదు. ఏమో. . . ఎప్పుడు తొందరపడాల్సి వస్తుందో. . .ఈ అసిస్టెంటింకా ట్రైయినింగ్‌లోనే ఉంది ... ఈమె మీద వదిలి తనెక్కడికీ కదలడానికి వీల్లేకనే భోజనానిక్కూడా వెళ్లలేదు. . .

ఈ స్పెషల్‌వార్డుతో వచ్చిన చిక్కే ఇది ... ప్రతి చిన్నదానికీ పోయి పిలుచుకు వస్తేనే కాని హౌస్ సర్జన్లు కూడా చూడ్డానికి రారు. . .

వాచీ చూసుకుంది. . . నాలుగైంది.

వార్డు బోయ్‌ని పిలిచి కాఫీ తెమ్మని పంపించింది. . .

ఎందుకైనా మంచిదని ఒకసారి వార్డులోకి వెళ్లింది సుమతి. . .

తను వెళ్లేప్పటికి భార్యతో సుధాకర్ అంటూన్న మాటలు సన్నగా వినిపించాయి. . .

"నువ్వు లేకపోతే నే నేం కావాలి?. ."

"అలా బాధపడకండి. . . నేను

**మానవ జీవితం అశాశ్వతమైనది కాకపోతే ప్రపంచంలో ప్రగతి అసాధ్యమని ఒక శాస్త్రజ్ఞుడు అన్నాడు. ఈవేళ పోతే రేపటికి రెండు; దీనికోసం చింతించకు - అన్నారు విజ్ఞులు. అయితే ప్రపంచం పుట్టి ఇంత కాలం అయినా ఈ దాపులో ఉన్న వ్యత్యాసం పోలేదు. ఆడది పోతే మగవాడు మళ్ళీ పెళ్లిపీటలమీద కూర్చోవడానికి సిద్ధం-కారణం ఏమైనా. మగవాడు పోతే ఆడది మళ్ళీ పెళ్ళి . సుకోరాదు.**

తప్పకుండా బ్రతుకుతాను . . ."

"నేను వట్టి మూర్ఖుణ్ణి . . . డాక్టర్ స్పష్టంగా చెప్పినా కూడా వినలేదు. . . నన్నెవ్వరూ. . . క్షమించరు.."

అతని కంఠం వణుకుతూంది. . .

ఇంక లోపలికి వెళ్లకుండానే తిరిగి వచ్చేసింది సుమతి. . .

ఇప్పు డేడిస్తే ఉపయోగ మేముంది? ఈ బుద్ధి రెండేళ్ల క్రిందటే ఉండాల్సింది. అప్పు డీమెకి పురుడు రావడానికి ఛీఫ్ ఎంత శ్రమపడాల్సి వచ్చిందో తను కళ్లారా చూసింది. . .

అప్పుడే ఛీఫ్ చెప్పారు. . ."ఆవిడ ఆరోగ్యం బాగాలేదు. మళ్లీ కాన్పు రాకూడదు. . . మీరు ఆపరేషను చేయించుకోండి. . ."

అలాగే అని గొర్రెలా తల ఊపే డితను. పండు లాంటి బాబు పుట్టేడప్పుడు. . . మళ్లీ ఇంతలోనే ఇదేమిటి?. . . ఛీ. . . ఈ మగాళ్లకి ఆడవాళ్ల ఆరోగ్యం గురించి ఏమీ అక్కర్లేదు. . .

ఇతని మొండితనం, పెంకెతనం తనకి కొత్తకాదుగా. . . అక్కతోనూ ఎప్పుడూ దేనికో ఒకదానికి తగాదా లాడుతూ పంతం పడుతూండేవాడు. అప్పింటికీ అక్కే సర్దుకుపోయేది. . . పాపం. . .

స్కూల్‌ఫైనల్ పాసయ్యాక సుధాకర్‌తోపాటే తనూ కాలేజీలో చేరతానంది అక్క. . . పైకి చదివించే స్తోమతు లేక కొంత, ఇంకా చదివిస్తే కట్నం మరీ పెరుగుతుందేమో అన్న


వినోదాబ్రదర్సు. తణుకు A.P

ఆల్‌కరెక్టు Rs. 16,000

1, 2. తప్పులకు Rs. 4,000

Rs. 20,000 MUST BE WON

(సుప్రీంకోర్టు తీరు ననుసరించి నడుపుతున్న సాహిత్య పోటీ). సాహిత్య పోటీ నెం. 70/12.

ముగింపు తేదీ 23-12-70 — కీ సొల్యూషను 31-12-70

ఎంట్రీ రుసుము రు. 1/- 5 ఎంట్రీలు రు. 4/- 12 ఎంట్రీలు రు. 9/-

**ఆధారములు :**—1. నమ్మినవారికి—ఉన్నాడు. (దైవం/స్వామి). 2. జీవితానికి విలువను ప్రసాదించేది—(మరణమే/త్యాగమే). 3. స్త్రీలబుద్ధి—మంటారు. (విచిత్ర/ప్రళయాంతక). 4.—కోసం ఏమైనా చేస్తున్నారు. (అధికారం/ధనార్జన). 5. నిజానికి ఈనాడు డబ్బున్నవాడికి—ఉంది. (స్వాతంత్ర్యం/స్వేచ్ఛ) 6. త్యాగం చెయ్యని వాడు—క్కూడా అర్హుడు కాడు. (పరిగ్రహణ/పదవి). 7. దుఃఖానికి కారణం—!ఇది క్షణికమే (కోరిక/ఆశ). 8. సత్ప్రవర్తనే మన—అనుకోవాలి. (రక్షణ/కాపలా). 9. భగవంతుని స్వభావం —(అగోచరమైంది/విచిత్రమైంది). 10. వాంఛలకు, అందాలకు అతడు —(బానిస/దాసుడు). 11. చదువుకున్నవాళ్ళల్లో ఇంత — భక్తి చూడలేదు. (దైవ/పతి). 12. మానవుడు దేవుని చేతిలోని —(కీలుబొమ్మ/విచిత్రవీణ).

**నిబంధనలు :**—1. రచయిత వాడిన పదమే సరిఅయినది. 2. మీ ఎంట్రీలు తెల్ల కాగితముపై వ్రాసి పంపవచ్చును. 3. ఒకరు ఎన్ని ఎంట్రీలు అయిననూ వ్రాసి పంపవచ్చును. 4. ఎంట్రీ రుసుము మనియార్డరు ద్వారాగాని, క్రాసుచేయని పోస్టలు ఆర్డర్లు ద్వారాగాని సంపవచ్చును. 5. పదములు వ్రాసిన కాగితముపై మీ పూర్తి పేరు, అడ్రసు వ్రాస్తూ మనియార్డరు రశీదుగాని క్రాసుచేయని పోస్టలు ఆర్డరుగాని జతపర్చి సంపవలెను. 6. ఎంట్రీలలో తుడుపులు, కొట్టివేతలు ఉండరాదు. 7. విజేతలు లిస్టు కొరకు తమపూర్తి అడ్రసుగల పోస్టలుకవరు పంపవలెను. 8. ముగింపుతేదీనాడుకూడా మీరుఎంట్రీలుపంపవచ్చును. 9. ఒకరికంటె ఎక్కువ మంది విజేతలు వచ్చిన బహుమతి సొమ్ము సమానముగా పంచబడును. 10. మేనేజిమెంటువారిదే తుది నిర్ణయం. 11. ఎట్టి ఆక్షేపణలున్నా ఫలితములు పడ్డ 15 రోజులలోగా రు. 10/— పంపుతూ ఆక్షేపణలు తెలుపవలెను. ఆక్షేపణలు సరికానిచో రు. 10/—న్నూ తిరిగి యివ్వబడదు. 12. కీ సొల్యూషను (ఫలితములు) ఆంధ్రపత్రిక, ఆంధ్రజ్యోతి, దినపత్రికల్లో ది. 31-12-70న ప్రకటించబడును. మీ ఎంట్రీలు, మనియార్డర్లు క్రింది అడ్రసుకు పంపండి.

వినోదాబ్రదర్సు (రిజిష్టర్డు) తణుకు, ప. గో. జిల్లా.

భయంవల్ల కొంత నాన్న అందుకు ఒప్పుకోలేదు. . .

సుధాకర్ కాలేజీలో చేరాక తమ ఇంటికి రావడం తగ్గించాడు. అక్క అదోలా ఉండేది. . . ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూ కూర్చునేది. . . చదువుకో నివ్వలేదని నిరుత్సాహమేమో అనుకున్నారంతా. . .

పెళ్ళిచూపుల కెవరు వచ్చినా ఆమె ఎలాంటి ఉత్సాహమూ చూపేది కాదు. ఒకటి రెండు సార్లు తనూ, అక్కా కలిసి సుధాకర్ ఇంటికి వెళ్ళారు. . . అతను మునపటంత సరదాగా ఉండేవాడు కాదు తమతో. . . వార్డు బోయ్ కాఫీ తెచ్చి ఇచ్చి వెళ్ళాడు. . .

అక్క సంగతి తలుచుకునేటప్పటికి సుమతికి కళ్ళతోబాటు మనసూ చెమ్మగిలింది. . .

జేబురుమాలుతో కళ్ళు వత్తుకుని కాఫీ తీసుకుంది. . .

వాచీ చూసుకుంది. . . నాలుగున్నరైంది. . .

అసిస్టెంటుని పిలిచి పేషెంటుని ప్రిపేర్ చెయ్యమని చెప్పి పంపింది. అక్క ఊహలే ఇంకా ముసురుకుంటున్నాయి. . .

ఒకసారి తనూ, అక్కా సినిమాహాల్లో సుధాకర్‌ని చూడ్డం జరిగింది. . .

అతని ప్రక్క నొక అమ్మాయి కూర్చుంది. . . ఆమెని తమకి పరిచయం చేశాడు.

"కమల. . . నాకు కాలేజీలో క్లాస్‌మేట్ మాత్రమే కాదు. . . కొంత చుట్టరికంకూడా ఉంది. . ."

ఆమె నవ్వుతూ నమస్కరించింది. ..

అక్క మాత్రం ఎంతో ప్రయత్నం మీద చిరునవ్వు ఖర్చు పెట్టి తిరిగి నమస్కరించింది. . . తమని గురించి అతను చెప్పిన మాటలు. . .

"మా ఇంటికి దగ్గర్లోనే ఉంటున్నారు వీళ్ళు. . . ఆమె చిన్నప్పట్నుంచి నా క్లాస్‌మేట్ స్కూల్‌ఫైనల్‌దాకా. ."

విశ్రాంతి సమయంలో అక్క సుధాకర్‌తోబాటు బయటికి వెళ్ళి ఏమో మాట్లాడి వచ్చింది. . .

సినిమా ఇంకా పూర్తికాకుండానే అక్కకి తలనొప్పి వచ్చిందని తా మింటికి వచ్చేశారు. . .

ఆ తరవాత అక్కలో చాలా మార్పు వచ్చింది. . .

మరో నెల రోజుల్లో అక్క నెవరో చూడ్డానికి వచ్చారు... అతనంత బాగా లేడు. . . ఆస్తిపాస్తులూ లేవు. . . ఏదో చిన్న ఉద్యోగం. .. అమ్మ కస లీ సంబంధం ఇష్టం లేదు. . . అక్క మాత్రం త నతన్ని చేసుకుంటానంది. . . తనకి అక్కమీద బలే కోపం వచ్చింది . . . తనకంటె ఎంతో అందంగా ఉన్న అక్క నల్లగా, లావుగా, పొట్టిగా ఉన్న అతన్నెందుకు ఒప్పుకోవాలి. . .

పెద్ద కట్నం ఇవ్వక్కర్లేదని నాన్న సంతోషించారు. . .

కాకి ముక్కుకి దొండపండన్నారు పెళ్ళికి వచ్చిన వాళ్ళు. . .

పెళ్ళిలో సుధాకర్ ప్రెజెంటు చేసిన స్టెయిన్‌లెస్ స్టీల్ టాయిలెట్ బాక్సుని అక్క ఇక్కడే వదిలేసింది. . .

ఆ తరవాత మరి సుధాకర్ తమ ఇంటికి రానేలేదు. . .

"పేషెంట్ రెడీ, స్టాఫ్! !. . ."

అసిస్టెంటు ఖంగారుగా వచ్చింది. . .

తన ఊహాలోకంలోంచి ఇవతలికి వచ్చిన సుమతి లేచి గబగబా వెళ్ళి పేషెంటుని చూసింది. లేబర్‌రూమ్‌కి వెళ్ళి డ్యూటీ డాక్టరుకి రిపోర్టు ఇచ్చి వచ్చింది. . . ఆయా వచ్చి వీల్‌ఛైర్లో పేషెంటుని కూర్చోబెట్టి లోపలికి తీసుకువెళ్ళింది. . .

వెడుతూంటే అంత బాధలోనూ కన్నీటితో అంది పేషెంటు సుధాకర్‌తో:

"అధైర్యపడకండి. . . పిల్లలు. . . జాగ్రత్త!. . ."

దుఃఖంతో మాట రాలే దతనికి. . .

పేషెంటు లోపల చాలా బాధపడి పోతూంది. . .

సుధాకర్ ఆందోళనతో ఇవతల నించున్నాడు. . .

సుమతి ఇవతలికి వచ్చింది. . .

అతని తల్లి, తండ్రికూడా అక్కడికి వచ్చి నించున్నారు.

"ఇంకా ఎంత సేపటికి డెలివరీ వస్తుంది, సుమతీ!. . ." బొంగురు పోయిన గొంతుతో అడిగాడు సుధాకర్. .

"ఇంకో పావు గంటలో రావచ్చునంటున్నారు డాక్టర్. . . ఛీఫ్‌కి ఫోన్ చేశా రిప్పుడే..." అని, పిలుస్తున్నా వినిపించుకోకుండా మళ్ళీ లోపలికి వెళ్ళిపోయింది సుమతి. . .

లోప లేం జరుగుతున్నదీ తెలీక ఆందోళన పడుతున్నా రివతల సుధాకర్ తల్లి తండ్రీని. . .

పది నిమిషాల్లో కార్లో వచ్చింది ఛీఫ్. . .

"ఆవిణ్ణి కాపాడాలి, డాక్టర్!..." బ్రతిమాలుతున్నట్టుగా అన్నాడు సుధాకర్.

"ప్రయత్నిస్తాను. . ." ముక్తసరిగా సమాధానం చెప్పి లోపలికి వెళ్ళింది ఛీఫ్. . .

పాప ఏడుపు వినబడ్డం, సుమతి ఇవతలికి రావడం ఇంచుమించు ఒకసారే జరిగాయి. . .

"ఆడపిల్ల పుట్టింది.. . కాని. . . తల్లి పోయింది. . ." ఎలాగో మాట పూర్తిచేసి గిరుక్కున తిరిగి లోపలికి వెళ్ళిపోయింది సుమతి.

కుప్పలా కూలిపోయాడు సుధాకర్... తల్లీ, తండ్రీ అతన్ని పట్టుకుని తాము బాధపడుతూనే ఓదారుస్తున్నారు. . . మరో పావుగంటలో ఇవతలికి వచ్చి సుమతి పాప నతని చేతుల్లో పెట్టి తనూ అతన్ని కాస్సేపు ఓదార్చింది. . .

ఇంటికి వెళ్ళిన సుమతికి భోజనం రుచించలేదు. . .

ఈమె వాలకం చూసి తల్లి అడిగింది: "అదేమే అలాగున్నావు?"

"సుధాకర్ భార్య పోయిందమ్మా..." అంది నిర్లిప్తంగా. . .

"ఏం?". . .

"అమ్మాయిని కని. . ."

తల్లి ముఖంలో విషాదస్మృతి రేఖ ఒక్కసారి అలుముకుని అంతలోనే మాయమవటాన్ని స్పష్టంగా చూసింది సుమతి. . .

గదిలోకి వెళ్ళి ఈజీఛైర్లో కూర్చుంది సుమతి. . .

ఎదురుగా గోడకున్న అద్దాలబీరువాలో అక్క స్టెయిన్‌లెస్ స్టీల్ టాయిలెట్ బాక్స్ కనిపించింది. . .

మళ్ళీ ఆమె మనస్సు గతంలోకి పరుగెత్తింది. . .

కాపరానికి వెళ్ళిన ఏడాది లోనే అక్క నెల తప్పింది. . .

తను స్కూల్‌ఫైనల్ పాసైంది. ..

అక్కకి పురుడుపోసే ఖర్చునీ, తన పై చదువుల ఖర్చునీ అంచనా వేసుకున్న నాన్న తనని కాలేజీలో కాక ఊళ్ళోనే కదా అని నర్సెస్ ట్రెయినింగ్‌లో చేర్చారు.

పెళ్ళైనతరవాత సంక్రాంతే మొదటి పండగ కావడంవల్ల అక్కనీ, బావనీ తీసుకువచ్చారు నాన్న. . . అప్పుడే అక్కకి సూడిదలూ జరిగాయి. . .



"నింగి నంటితీరాలని ..."

ఫోటో— ఎస్. బి. తకల్‌కర్ (కొల్హాపూర్)

ఆ నాలుగు రోజులూ వాళ్లిద్దరూ అసలు వదిలి ఉండేవాళ్లు కాదు. . . అక్క ఇక్కడున్న మూడు నెలల్లోనూ వారాని కోసారి బావ వచ్చేవారు. . . వచ్చినప్పుడల్లా రోజూ వాళ్లిద్దరూ బజారుకో, సినీమాకో తప్పనిసరిగా వెళ్లేవారు. . .

మరో వారం రోజుల్లో పురుడు వస్తుందనగా బావ పెళ్లిలోనే పెట్టాల్సింది, అప్పుడు కుదరలేదంటూ ఒక రాళ్ల నెక్లెస్ చేయించి తెచ్చారు. . .

"ఇబ్బందిపడుతూ ఇప్పు డెందుకు, బాయనా, ఇది. . . పురుడు వచ్చాక చూసుకోవచ్చుగా. . ." అంది అమ్మ. ..

"అలా అనకండి. .. తను నిండుమనిషి . . . ఇప్పటికే మాకు సిగ్గు చాలా ఆలస్యం చేశాం. . . తన సంతోషమే నా సంతోషం. . ." అన్నారు బావ. . .

అసలే తెలుపేమో — అందులోనూ నెలలు నిండిన మనిషికూడా కనక అక్క ఆ నెక్లెస్ పెట్టుకుంటే దిష్టి తగులుతుందేమో అన్నట్టుంది. . .

అక్క అదృష్టాన్నందరూ అభినందించుకున్నారు. . .

తను ట్రెయినింగయే హాస్పిటల్ లోనే అక్కని తరుచు పరీక్ష చేయించేది.

పదో నెల వచ్చి ఇరవై రోజులైనా పురుడు రాకపోవడంతో ఛీఫ్ సలహామీద హాస్పిటల్లో జాయినై పోయింది అక్క. . . స్పెషల్ వార్డ్ కావడంవల్ల ఎప్పుడూ ఆమె దగ్గరే కూర్చునేవారు ఆ వారం రోజులూ ఆఫీసుకి సెలవు పెట్టిన బావకూడా. . .

ఎంతకీ పురుడు రాకపోవడంతో అక్క ఆందోళన పెరిగి బాధపడుతూండేది. ఆమెని చూసి బావకూడా కన్నీరు పెట్టుకోవడం తను చాలాసార్లు చూసింది. . .

చివరికి. . . ఒక దుర్ముహూర్తంలో పురుడు సవ్యంగా రాకపోవడంవల్ల. . . ఆమెకి ఆపరేషన్ చేసి దబ్బపండులాంటి అబ్బాయిని ఇవతలికి తీశారు డాక్టర్. . .

కుట్లు వేయడం పూర్తిఅయినా అక్క మరి కళ్లు తెరవలేదు. . . తామందరికీ ఆ రాత్రి కాళరాత్రి! !. . .

అమ్మనీ, బావనీ పట్టుకోవడం కోసం నాన్న తన దుఃఖాన్ని దిగమింగుకోక తప్పింది కాదు. . . ఆ పది రోజులూ బావ దుఃఖాన్ని ఆపలేకపోయా రెవరూ...

ఇంత ప్రేమకల బావతో కాపరం చేసే యోగం అక్కకి లేకపోయిందన్నారు కొందరు. జాతకాలు సరిగా చూడలేదేమో అని వ్యాఖ్యానించారు మరికొందరు. . .

"తల్లిగండాన పుట్టాడు చంటివెధవ." నోరెరగని జీవంమీద అకారణ ద్వేషం చూపించారు ఇంకా కొందరు సానుభూతిపరులు. . .

పసివాడి పని తనే చూడాల్సి వచ్చేది. బావ ఎప్పుడూ ఏదో లోకంలో ఉన్నట్టుండేవారు. పచ్చి మంచినీళ్లైనా ముట్టేవారు కాదు. ఎవ రెన్ని విధాల


# శ్రీ హరి ట్రేడర్స్ (రిజిష్టర్డు)

**3-4-458, బర్కత్‌పుర, హైదరాబాదు - 27.**

(సుప్రీము కోర్టు తీర్పు ననుసరించి భారీ ఎత్తున నిర్వహింప బడుచున్న సాహిత్య పోటి)

## సాహిత్య పోటీ నెం. 1. రూ. 25,000 గెలుపొందండి.

**మొదటి బహుమతి రూ. 15,000. 1, 2 తప్పులకు రూ. 3,000. లఘు కూపను రూ. 7,000**

**ముగింపు తేది 9-1-71 ఫలితాలు 14-1-71 (సంక్రాంతి రోజు)**

ప్రవేశ రుసుము—ఒక కూపను రూ. 1-00. ఆంధ్రపత్రిక, ఆంధ్ర భూమి దిన పత్రికలలో చూడండి.

**ఆధారముల స్థాయి మా ప్రత్యేకత. ప్రతి నాలుగు కూపనులకు ఒక లఘు కూపను ఉచితము.**

**ఆధారములు:** 1. మానవ జన్మ భగవ దర్పితం. అంతేగానీ భగవంతుడు ప్రభుత్వం/ప్రజల కోసం కాదు. 2. నిజం/అబద్ధం మాట్లాడితే యెంత చిన్న పనియైనా సరే, ఎంత చిన్న పరిశ్రమయైనా సరే, హింస అనేది లేకుండా సాగదు. 3. ఏదో ఒక విశిష్టమైన మానవ సేవ ఒనర్చిన వ్యక్తిని హిందూ మతస్థులు అవతార పురుషునిగా పూజిస్తారు/భావిస్తారు. 4. తన చుట్టూ వున్న పదిమంది తనని గురించి గొప్పగా/మంచిగా అనుకోవాలనే అభిప్రాయంలో బ్రతుకుతాడు మానవుడు. 5. ఎవరి ఆశ/స్వేచ్ఛ కైతే హద్దులుండవో వారి శోకానికి గూడా హద్దులుండవు. 6. తిండిపెట్టిన భాగ్యవంతుల్ని కృతజ్ఞతతోగాక ఈర్ష్యతో/రోషంతో చూడటం మానవ నైజం. 7. మరపు/ఆశ అనే మహా భాగ్యాన్ని ఈశ్వరుడు మనకు ప్రసాదించాడు. అందువల్లనే మనం జీవించగల్గుతున్నాం. 8. సౌఖ్యానికి దగ్గర త్రోవ లేదు. సూటి మార్గంలోనే వచ్చి ఆ ఘనతను/ఫలితాన్ని దక్కించుకోవాలి. 9. ప్రేమ వున్న చోట ద్వేషం/త్యాగం వుంటుంది. 10. ఆదరాభిమానాలను అందుకోవటానికి ఈ లోకంలో ఉన్నదల్లా చిరునవ్వు/డబ్బు ఒక్కటే. 11. ఏ ఉత్తమ సాధనకైనా ప్రత్యక్షానుభవము, కార్యదీక్ష/నిజాయితీ తప్పని సరిగా వుండి తీరాలి. 12. కంటి నిండా నిద్ర, కడుపు నిండా భోజనం దేహానికి శాంతి నిస్తాయి. కాని దేహం/మనసు వాటితో తృప్తిపడదు.

**నిబంధనలు:** 1. మీరు తప్పు అనుకొన్న పదములను సిరాతో కొట్టివేయాలి. పట్టిక పూర్తి చేసిన తర్వాత దానిని కత్తిరించి M.O. రసీదుగాని I.P.O. గానీ, మా క్యాషు రసీదులు గానీ జతపరచి పంపాలి. I.P.O. క్రాస్ చేయకూడదు. 2. ఆధారములుగా యిచ్చిన వాక్యములన్నియూ పుస్తకములనుండి ఎన్నుకొనబడినవి. రచయితల పేర్లు, రచనల పేర్లు (పేజీ నంబర్లతో సహా) ఫలితములతోగూడా ప్రకటించబడును. రచయిత వాడిన పదమే సరియైనది. 3. ఒక్కొక్కరు ఎన్ని పట్టికలనైననూ ఒకే కవరులో పెట్టి పంపవచ్చును. 4. అన్ని పట్టికలు శ్రీహరి ట్రేడర్స్ ప్రవేశ పత్రములు మాత్రమే అయి ఉండాలి. స్వయముగా తయారుచేసి వ్రాసి పంపిన పట్టికలు పోటీకి అనర్హములు. 5. ఆల్ కరెక్టు కూపను ఎవ్వరూ పంపనిచో అన్నిటికంటె తక్కువ తప్పులు గల కూపను పంపినవారికి మొదటి బహుమతి, అదే విధముగా యితర బహుమతులు యివ్వబడును. ఒకరికన్న ఎక్కువ విజేతలున్న బహుమతి మొత్తము సమానముగా పంచబడును. 6. ఎక్కువ పట్టికలు కావలసినవారు 20 పై. స్టాంపులు పంపి పోస్టు ద్వారా మావద్ద పొందవచ్చును, లేక మా ఏజంట్ల వద్ద పొందవచ్చును. 7. ముగింపు తేదీ తర్వాత మాకు చేరే పట్టికలు అంగీకరించబడవు. 8. ఆక్షేపణలు ఉన్నచో ఫలితములు ప్రకటించబడిన పది రోజులలో రూ. 5 పంపుచూ మాకు తెలియజేయాలి. ఆక్షేపణలు నిజముకానిచో రూ. 5 కోల్పోదురు. లావాదేవీలు ఏమైనా ఉన్నచో హైదరాబాదు కోర్టునందే పరిష్కరించుకోవాలి. 9. వెయ్యి రూపాయలకు మించని బహుమతులు M.O. ద్వారానూ, మించిన బహుమతులు బ్యాంకు డ్రాఫ్టు ద్వారానూ పంపబడును. పది రూపాయలకు మించని బహుమతులు క్యాషు రసీదుల ద్వారా పంపబడును. 10. విజేతల పట్టిక విజేతలందరికి మాస్వంత ఖర్చులతో వెంటనే పంపబడును. తర్వాత పది రోజులలో ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురింపబడును. 11. ఒక్కొక్కరికి ఒక బహుమతి మాత్రమే యివ్వబడును. (అంటే లఘు కూపను కాక).

మా ఏజంట్ల అడ్రసులు త్వరలో ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రచురింప బడును. ఇంకా కొత్త ఏజంట్లు కావాలి. వివరాలకు మాకు వ్రాయండి.

(ఆంధ్రప్రభ, ఆంధ్రపత్రిక, చుక్కాని వార పత్రికలలో గూడా మా సాహిత్య పోటీ పట్టికలు లభించును.)


(తరువాయి పక్క పేజీలో)

చెప్పినా ఆయన అక్క ఉండే ఆ గది లోంచి అసలు బయటికి వచ్చేవారే కాదు.

పసివాణ్ణి చూపిస్తే నే ఆయన దుఃఖం పెరుగుతుందేమో అని ఆ ప్రాంతానికే తీసుకుపోయేది కాదు తను వాణ్ణి. . .

"పద్దైనా పడుకోకుండా ఏమిటే అలాగే కూర్చున్నావు?. . ."

అప్పుడే లోపలికి వచ్చిన తల్లిని చూసి ఉలిక్కిపడింది సుమతి. . .

సుమతి కళ్లు బాగా తడిసి ఉండడం చూసి తల్లి అడిగింది:

"ఎందు కలా బాధపడుతున్నావు. . . ఏం?"

"ఏం లేదమ్మా!. . . అక్క జ్ఞాపకం వస్తేను. . ."

ఒక్క క్షణం అలాగే నిలుచుని తల్లి మాట్లాడకుండా వెళ్లి ఆమె పక్కమీద పడుకుంది. . .

"కొరగాని ఆలోచనలు పెట్టుకోక పడుకో... వేళకి తిండీ, నిద్రా లేకపోతే తరవాత నీ కోసంకూడా మేం ఏడవాలి..." తెచ్చిపెట్టుకున్న గంభీరత అమ్మ మాటల్లో స్పష్టంగా తెలిసిపోయింది సుమతికి. . .

పాపం!. . . అమ్మ!. . . ఆ కడుపు కష్టంవల్ల రోజురోజుకీ ఈమె మనస్సు మొద్దుబారి పోతూంది. . . అనుకుంది సుమతి. . .

కళ్లు బరువుగా ఉన్నాయి కాని నిద్ర మాత్రం రావడం లేదు.

లేచి వెళ్లి లైటార్పి, బెడ్‌లైటు వేసి కుర్చీ కిటికీ దగ్గరికి లాగి కూర్చుంది. . .

దూరంగా హాస్పిటల్ కనిపిస్తూంది. ఇందాకటి సన్నివేశం తన మనస్సులో మెదిలింది మళ్లీ. . .

పదేళ్ల క్రితం ఆ నాడు బావ ఏడ్పుకీ, ఈ నాడు సుధాకర్ ఏడ్పుకీ ఏమీ తేడా కనిపించలేదు. . .

బావ తల్లిగారు అడగ్గానే బాబుని అమ్మ ఇచ్చేసింది. . . తరుచు బాబు క్షేమం రాయమన్నా రంతా. . .

వాళ్లు వెళ్లిన వారం రోజులకో ఉత్తరం వచ్చింది. . . బాబు కులాసాగా ఉన్నాడనీ, వేళపట్టున పాలు తాగుతున్నాడనీ రాశారు బావ. . .

ఆ తరవాత నెలదాకా మళ్లీ ఉత్తరం లేదు. . .

బాబు కెలాగుందో అని తమ కాందోళన ఎక్కువైంది. అమ్మ ఒకసారి వెళ్లి చూసి వస్తానంది...ట్రెయినింగ్ పరీక్షలు దగ్గిర పడుతూండడం వల్ల తనకి వెళ్లి వచ్చే తీరిక లేకపోయింది. . .

ఆ సాయంత్రానికే తిరిగి వచ్చేసిన అమ్మని చూసి తామంతా ఆశ్చర్య పోయారు.

ఏమీ మాట్లాడకుండా నేరుగా వంటింట్లోకి వెళ్లి ఏడుస్తూ కూర్చుంది.

తను వెళ్లి బా బెలాగున్నాడని అడిగింది. . . బాగానే ఉన్నాడం దావిడ. . .

"మరి ఏడుపెందుకు?" వినుగ్గానే అడిగింది తను. . .

"దాని నోట మట్టి కొట్టుకుని అది పోయింది. . . గడపకి తోరణాలు ఎండి పోతే మళ్లీ కట్టుకుంటారు. . . ఎంతసేపు . . .?"

---

ఈ పట్టికను కత్తిరించి పంపండి

# శ్రీ హరి సాహిత్య పోటీ నెం. 1 ప్రవేశ పట్టిక

| | రు. 1 | కూపను నెం. 1 | రు. 1 | కూపను నెం. 2 | రు. 1 | కూపను నెం. 3 | రు. 1 | కూపను నెం. 4 | లఘు కూపను | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | ప్రభుత్వం | ప్రజలు | ప్రభుత్వం | ప్రజలు | ప్రభుత్వం | ప్రజలు | ప్రభుత్వం | ప్రజలు | ప్రభుత్వం | ప్రజలు |
| 2 | నిజం | అబద్ధం | నిజం | అబద్ధం | నిజం | అబద్ధం | నిజం | అబద్ధం | నిజం | అబద్ధం |
| 3 | పూజిస్తారు | భావిస్తారు | పూజిస్తారు | భావిస్తారు | పూజిస్తారు | భావిస్తారు | పూజిస్తారు | భావిస్తారు | పూజిస్తారు | భావిస్తారు |
| 4 | గొప్పగా | మంచిగా | గొప్పగా | మంచిగా | గొప్పగా | మంచిగా | గొప్పగా | మంచిగా | గొప్పగా | మంచిగా |
| 5 | ఆశ | స్వేచ్ఛ | ఆశ | స్వేచ్ఛ | ఆశ | స్వేచ్ఛ | ఆశ | స్వేచ్ఛ | ఆశ | స్వేచ్ఛ |
| 6 | ఈర్ష్యతో | రోషంతో | ఈర్ష్యతో | రోషంతో | ఈర్ష్యతో | రోషంతో | ఈర్ష్యతో | రోషంతో | ఈర్ష్యతో | రోషంతో |
| 7 | మరపు | ఆశ | మరపు | ఆశ | మరపు | ఆశ | మరపు | ఆశ | మరపు | ఆశ |
| 8 | ఘనత | ఫలితం | ఘనత | ఫలితం | ఘనత | ఫలితం | ఘనత | ఫలితం | ఘనత | ఫలితం |
| 9 | ద్వేషం | త్యాగం | ద్వేషం | త్యాగం | ద్వేషం | త్యాగం | ద్వేషం | త్యాగం | లఘు కూపను 7,000 | |
| 10 | చిరునవ్వు | డబ్బు | చిరునవ్వు | డబ్బు | చిరునవ్వు | డబ్బు | చిరునవ్వు | డబ్బు | ప్రతి నాలుగు కూపనులకు | |
| 11 | కార్యదీక్ష | నిజాయితీ | కార్యదీక్ష | నిజాయితీ | కార్యదీక్ష | నిజాయితీ | కార్యదీక్ష | నిజాయితీ | ఒక లఘుకూపను ఉచితము. | |
| 12 | దేహం | మనసు | దేహం | మనసు | దేహం | మనసు | దేహం | మనసు | ఆధారములు 8 మాత్రమే | |

పేరు ____________________

చిరునామా (అడ్రసు) ____________________

ఈ పట్టికను కత్తిరించి పంపండి




## (క్రిందటి సంచిక తరువాయి)

### 5

ఆ వేళ ఆదివారం. నాన్నగారు కూడా ఇంట్లోనే ఉన్నారు. మైనా ఊళ్లో తిరగడానికి వెళ్లింది. వెళ్లినదల్లా లబోదిబో మంటూ వచ్చేసింది. "ఏం? ఏమైందీ?" అంటూ అమ్మ అడిగింది.

"రామచిలుకమ్మా, దెబ్బతిని పడిపోయింది. నేను చూడలేను దాని బాధ" అంది.

"అది నీ జాతా? రంగా? ఎందుకే మధ్యన నీ కంత బాధా?" అంది అమ్మ.

"అది నా కులం కాకపోయినా నా జాతి పక్షే. నా రంగు కాకపోయినా నొప్పి, బాధా అందరిదీ ఒకటే. ప్రాణానికి రంగు లేదు గదా" అంది మైనా. "మీరు మనుష్యులైనా నేను పక్షినైనా మనకి స్నేహం ఎల్లా కుదిరిందీ" అంది పైగా.

"ప్రేమకి చిలుకా గోరింకా అంటారు ఇదే గాబోలు" అన్నారు నాన్నగారు. "నీ కున్న బుద్ధి మా మనుష్యులకి కూడా ఉంటే బాగుండునే" అని నాన్నగారు నములుతున్న చెక్క ముక్క ఆప్యాయంగా దాని నోటికి అందించాడు. "పద" మని దానితో కలిసి వెళ్లి చిలుకని ఇంటికి తెచ్చాను. అమ్మ మామిడిపండు రసం దాని నోట్లో పోసింది. అది తాగాక దానికి బలం వచ్చింది. అప్పుడు చిలక "నిన్న సాయంకాలం నన్ను గద్ద తన్నితే పడిపోయాను. గూట్లో నా పిల్లలున్నారు. నా కొడుకు, కూతురు నా కోసం ఏడుస్తూ ఉంటారు. నా మొగుడు ఎక్కడని నా కోసం వెతుకుతున్నాడో" అని చెపుతుంటే దానికి కళ్లలో నీళ్లు తిరిగాయి, మైనా చిలుకమ్మ గూడు ఎక్కడో కనుక్కుంది. అమ్మ శెనగలు రుబ్బి ఇచ్చింది. మామిడి పండు ముక్కలుకూడా ఇచ్చింది. అవి పట్టుకుని మైనా చిలకమ్మ ఇంటికి వెళ్లింది. పిల్లలకి శెనగపిండి ముద్ద తినిపించింది. మామిడి పండు ముక్కలు చిదిపి పెట్టింది. చిలక, నాన్న సంతోషించారు. మైనాతో—"ఇంతదూరం రోజూ రాకయ్యా, నేను పిల్లలని చూసుకుంటాను. దెబ్బ మానగానే చిలకమ్మని పంపు. దండాలయ్యా" అన్నాడు.

వారానికి చిలకమ్మ దెబ్బ మానింది. "ఇంక నా పిల్లల దగ్గరికి వెళతా" నంది. అమ్మ "సరే" నంది. చిలుక దీవించింది. "మీ ఇల్లు చల్లగా ఉండాలి. మీ ఇంట్లో బంగారం పండాలి" అని దీవించింది.

చిలుక వెళ్లిపోయింది. పండూ కోసం బాదం కాయలు, జామపళ్లు వాళ్ల పెరట్లో పడేస్తూ ఉంటుంది, రోజూనూ.

### 6

**ఒకనాడు మైనా వెళ్లి తాటిచెట్టుమీద వాలింది.** అప్పుడు తాటిచెట్టు మైనాని పలకరించింది. "చెట్లన్నిటి లోకీ నేను ఎంత ఎత్తో చూశావా? నా ఉపయోగా లెన్నో తెలుసా? కొబ్బరిచెట్టూ ఎత్తే ననుకో కాని నా ఉపయోగాల్లో పదోవంతు కూడా దానికిలేవు. నాలో ప్రతి భాగము కూడా ఎంతో ఉపయోగం. అబ్బో! నన్నుగురించి చెప్పాలంటే ఎంతయినా ఉంది. నా ఆకులు బీదవానిగుడిసెనుండి మహారాజుకి విసిరే విసనకర్ర వరకు పనికి వస్తాయి. అబ్బో! నన్ను గురించి చెప్పాలంటే ... నా బెల్లం ఎన్నో మందులకి పనికి వస్తుంది. నా పాలు మనిషికి హుషారు నిస్తుంది. అబ్బో, నన్ను గురించి చెప్పాలంటే — శ్రీ వాల్మీకి వారు రామాయణం నా ఆకుల మీదే వ్రాశారు. వేదకాలం నుంచీ నా ప్రాముఖ్యం ఋషులు గ్రహించారు. అబ్బో నన్ను గురించి చెప్పాలంటే ... నా ముంజెలు శివుని కళ్లు జ్ఞాపకం చెయ్యవూ? ఆ నాడు శ్రీరాములవారు వారధి కట్టినప్పుడు శ్రీ ఆంజనేయుల వారు నన్ను ఎంతో ఉపయోగించుకున్నారు. అబ్బో నన్ను గురించి చెప్పాలంటే — నా ఆకుల గురించే రామాయణం రాయవచ్చు. విను, వెళ్లిపోకు. నా ఆకులతో పందెళ్లు, బుట్టలు, చాపలు ... అయ్యో! వెళ్లిపోతున్నావా?"

"చాలు ఊరుకో" అంది మైనా. "నువ్వు చెప్పినట్లు నువ్వు చాలా ఉపయోగమే. కాని నీకు ఆత్మస్తుతి పరనిందా అని రెండు చెడ్డ గుణాలు ఉన్నాయి. నిన్ను గురించి నువ్వే అంతగా పొగుడుకో కూడదు. కొబ్బరి చెట్టుని నిరసించావు. ఇందువల్ల నీ కాయలు దేవుని కియ్యడానికి పనికిరావు. మరే శుభకార్యాలకు పనికి రావు" అని చెప్పి మైనా ఎగిరిపోయి పండూ దగ్గిరికి వెళ్లిపోయింది.

### 7

**ఆవేళ పండూ పుట్టిన రోజు.** వాళ్లమ్మ పండూకి నూనె రాసింది. ఒంటికి పెసరపిండి రాసి నలిచింది. ఆ నలుగుతో ఒక కోడిని చేసింది. ఆ కోడి నోట్లో పెసరగింజ పెట్టింది. ఆ కోడికి ప్రాణం వచ్చింది.

---

"బావ మళ్లీ పెళ్లి చేసుకుంటున్నారా?"

"పది రోజు లైందిట పెళ్లయి... పసివెధవని తల్లి కప్పగించి మనుగుడుపులికి వెళ్లాట్ట పెళ్లికొడుకు..."

ఇంక తన కక్కడుండడానికి బుద్ధి పుట్టక అమ్మ వచ్చేసింది...

ఆశ్చర్యమూ, కోపమూ ముంచుకు వచ్చాయి తనకి...

ఆ వేళ అక్క కోసం అంతగా ఏడ్చిన బావేనా ఇలా చేసింది అన్న ఊహ అతనిపై అసహ్యాన్ని కలిగించింది...

అతను మాత్రం అప్పుడప్పుడు బాబు క్షేమం రాసేవాడు నాన్నకి...

"పదకొండైంది. పడుకో, అమ్మా!.." గది గుమ్మంలో నించున్న నాన్న హెచ్చరిక విని లేచి మంచినీళ్లు తాగి వచ్చి తలుపులు వేసి పక్కమీద పడుకుంది సుమతి...

ఆవలింతలు రావడమేకాని నిద్ర పట్టడం లేదు...

ఎదురుగా గోడకి అక్కపెళ్లికి అందరూ కలిసి తీయించుకున్న గ్రూప్ ఫోటో కనిపించింది... లేచి వెళ్లి లైటు వేసి ఫోటో దగ్గిరగా తీసుకుని తృప్తిగా చూసుకుంది..

ఆ ఫోటోని టవల్‌తో తుడిచి మళ్లీ గోడకి తగిలించింది...

అక్క చిరునవ్వు ముఖం ఎప్పటికీ తన మనస్సులో మాయం కాదు...

ఆ చిరునవ్వులోనే ఉంది ఆమె అమాయికత్వమంతా... పాపం!...

అందుకే జీవితంతో అంత త్వరగా రాజీపడి పోగలిగింది...

అనుభవించే యోగ ముండాలి కాని ఏ వస్తువైతేనేం, ఏ వ్యక్తి అయితేనేం...

అప్పట్లో అక్క మనస్సు తెలుసుకో లేక పోయా రెవరూ ఆ ఇంట్లో...

తను ట్రెయినింగ్ పాసై ఇక్కడే పోస్టింగ్ వేయించుకుంది...

ఆ తరవాత రెండేళ్లకి ఒకనాడు తను డ్యూటీలో ఉండగా సుధాకర్ కమలని తీసుకువచ్చి జాయిన్ చేశాడు పురిటికి...

అప్పు డర్థమైంది తనకి—ఆ నాడు అక్క సినిమాహాల్లో సుధాకర్‌తో ఏం మాట్లాడిందీ, ఎందు కంత సులభంగా బావని పెళ్లాడ్డానికి ఒప్పుకున్నదీని...

అక్కలోకంటే కమలలో ఏ సౌందర్య రేఖ సుధాకర్‌కి కనిపించిందో అదే ఆత్మ శక్తిని సుధాకర్‌లోకంటే బావలోనే చూసుకోవడానికి రాజీపడిపోయింది కాబోలు అక్క!...

ఆ తరవాత అయిదేళ్ల లోనూ మరి ఇద్దరు పిల్లలు పుట్టారు కమలకి— ఆ హాస్పిటల్‌లోనే, ఆ వార్డులోనే...

ఈ సారితో పాపం... శాశ్వతంగా కళ్లు మూసింది... కమల...

ఏడాది కాపరంలోనే నూరేళ్లనీ నిండించుకుంది... అక్క...

కమల!...

అక్క! !...

బావ!...

సుధాకర్! !...

పెళ్లాం కొంగు పట్టుకుని తిరిగి, ఆమె పోయినప్పుడు దాదాపు పిచ్చివాడై పోయి, నెల తిరక్కుండానే మళ్లీ పెళ్లి కొడుకైన బావరూపం ఒకసారి...

డాక్టరు స్పష్టంగా హెచ్చరించినా మళ్లీ తన భార్యకి మాతృత్వాన్ని కలిగించి బలవంతపు పురుడనే ఆయుధంతో ఆమెని దారుణంగా హత్యచేసిన సుధాకర్ రూపం మరొకసారి ఒకదాని తరవాత ఒకటిగా వరసగా సుమతి మనసులో చోటు చేసుకున్నాయి.

గడియారం నాలుగు కొట్టింది.

మరునాడుదయం సుమతితల్లీ, తండ్రీ వెళ్లి సుధాకర్‌ని పరామర్శ చేసివచ్చారు...

తెల్లవార్లూ నిద్ర లేకపోవడం వల్ల బాగా తలనెప్పిగా ఉండి డే ఆఫ్ పెట్టి తన గదిలో పడుకునుంది సుమతి...

అప్పుడే బజారునుంచి వచ్చిన తండ్రితో తల్లి అంటున్న మాటలు సన్నగా వినిపించాయి సుమతికి...

"నలుగురు పిల్లలైతే ఉన్నారుగాని అతనికేం వయస్సు ముదిరిపోయిందనీ. ఈ వేళ మధ్యవాళ్లు కదిపారు. రేపు అసలు వాళ్లే అడుగుతారు... వాళ్లంతట వాళ్లు అడిగినప్పుడు మనం కాదంటే బాగుంటుందా?... ఇదీ ఉద్యోగం చేసుకుంటూందిగా!... తరుణంలోనే కట్టబెట్టేస్తే అతనూ ఆ బాధ మరిచి పోతాడు... మీ రాటే అడ్డుపుల్లలు వెయ్యకండి..."

భరతమాత ముద్దుబిడ్డగా, ఆడపిల్లల కన్నతల్లిగా తన తల్లి అంటూన్న ఆ మాటలు గునపంతో తల పగలకొడుతూన్నట్టనిపించాయి... అప్పుడే నిద్ర మేల్కొంటూన్న సుమతికి...

సుమతి రిస్టువాచీ చూసుకుంది... మూడున్నరైంది... ★